కానుక

మాదిరెడ్డి సులోచన

కూతురు నిదుర పోతే క్రాంతి వడగళ్ళ వాన వెలిసినంత ప్రశాంతత ఫీలవుతుంది. బేబీకి రెండేళ్ళు.

సామాన్లు సర్దటంలో ఆరితేరినఅమ్మాయి. పడకగది తలుపులు చేరవేసి, డ్రాయింగ్‌రూమ్‌లోకి వచ్చి వార్తాపత్రిక చేతిలోకి తీసుకుంది. కాలింగ్‌బెల్లు మ్రోగింది. విసుక్కుంటూ తలుపు తీసింది. పోస్ట్‌మాన్ రెండు కవర్లు ఇచ్చి వెళ్లిపోయాడు. ఒకటి మామగారు రాశారు. క్షేమ సమాచారాలు మాత్రమే ఉన్నాయి. రెండవ కవరు మీది దస్తూరి చూస్తూనే ఆనందముతో గంతులు వేయాలనిపించిందేమో, కూనిరాగం తీస్తూ కుర్చీలో కూర్చుంది. శుభలేఖ మాత్రమే కనిపించింది.

'ఇది వర్స్ట్ ఫూల్ !'అని స్నేహితురాలిని తిట్టుకుని శుభలేఖ చూచింది.

చి సౌ రాధను... చి. ప్రసాద్, యమ్. ఎస్. యు.ఎస్.ఎ కు అని ఉంది. తారీఖు, స్థలం చూచుకుని మరోసారి సంతోషపడింది. రాధ, క్రాంతి ఒకటవ తరగతి నుండిబి.యస్సీ. వరకు కలిసి చదువుకున్నారు: మంచి స్నేహముంది. క్రాంతి తల్లికి చదివించే స్తోమత్తు లేక వివాహము చేసింది. రాధ అమెరికావెళ్లింది పై చదువుల కోసము. క్రాంతి సంసారములో మునిగి తేలుతూ ఉత్తరాలు రాయటం అశ్రద్ధ చేస్తుంది. బహుశః రాధకు చదువు మూలాన తీరిక ఉండదేమో. ఈ రోజు. మూడు సంవత్సరాల తరువాత, శుభలేఖ వచ్చింది. తప్పక స్నేహితురాలి వివాహానికి వెళ్లాలని నిశ్చయించుకుంది. ఢిల్లీలో క్రాంతిభర్తకు ఉద్యోగము. రెండున్నర సంవత్సరాల క్రితం ఢిల్లీ వచ్చింది మళ్లీ హైదరాబాద్ వెళ్లనేలేదు. దాదాపు పదిహేను వందల జీతము వచ్చినా, మామూలు జీవితం గడపడం కష్టమయి పోతుంది. ధరల పెరుగుదల, తోటివారితో సమంగా ఉండాలనే తాపత్రయము, కుటుంబ భారము తలయెత్తుకోనివ్వవు. ఏనెల కానెల ఇంతో, అంత మిగల్చాలి అనుకుంటారు. కాని అప్పులేకుండా బ్రతకడమే ఓ వరంలా అనిపిస్తుంది. తల్లిని చూడాలని ఉన్నా, ఆమెకు తనకు చార్జీలు ఇచ్చి పిలుచుకుపోయే శక్తిలేదు. అందుకే పురుడుకూడా ఢిల్లీలో పోసుకుంది. క్రాంతి భర్తకూడా హద్దులూ, అజ్ఞలు, అంటూ హడావుడి చేసే మనిషి కాకపోయినా; పరిస్థితులు అర్థం చేసుకోలేనంత అమాయకురాలేంకాదు.

సాయంత్రము భర్త వచ్చేసరికి, ఉత్సాహంగా యెదురు వెళ్లింది.

"ఏమిటోయ్ చాలా ఉత్సాహంగా ఉన్నావు?" బూట్లు విప్పకుంటూ అడిగాడు.

"మారాధ పెళ్ళండీ ఈసారి తప్పక వెళ్లాలి" అన్నది."మీరాధ పెళ్లి తరువాత గాని మా సింగ్‌గారింట్లో పార్టీకి వెళ్లకపోతే మన పెళ్లిచేస్తాడు."

"ఏం మనుషులండీ, నాస్నేహితురాలి పెళ్లి వార్త చెబితే మీ స్నేహితుని పార్టీ ముఖ్యం అంటారేం ?" తిరిగి చూచేసరికి, శ్రీనివాస్ లేడు అక్కడ అతను బాత్‌రూమ్‌లో దూరినట్లున్నాడు.

"ఛీ...ఇదంతా ఇంట్లో కూర్చుని తింటూ ప్రతి పైసాకు అతని మీద ఆధారపడటం వల్లే ఇంత నిర్లక్ష్యం. ఈసారి బేబి పెద్దదవుతుంది, ఏదయినా చిన్న ఉద్యోగం చూచుకోవాలి." అనుకుంది క్రాంతి.

టీ త్రాగి ఇద్దరూ సింగ్ ఇంటికి వెళ్లారు. అప్పటికే అందరూ చేరారు అక్కడికి. ఒకరిపై ఒకరు జోకులు విసురుకుంటూ, భోజనముతోపాటు కబుర్లు భోజనము చేస్తున్నారు. క్రాంతి మాత్రం మౌనంగా ఆలోచిస్తుంది. రాధ పెద్ద చదువులు చదివింది. చదువువల్ల సంస్కారము, విశాల భావాలు అబ్బుతాయి తనకు చదువుకునే అవకాశాలుండి కూడా చదువుకోలేకపోయింది..."

"ఏమోయ్ శ్రీనివాస్ మీ ఆవిడకు మౌనవ్రతమా ఏమిటి?" శాస్త్రి అడిగాడు.

"బయటనే ఈ పోజు ఇంట్లో నేనే మౌనము వహించాలి." అన్నాడు. అందరూ నవ్వారు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎల్. ఎస్. ఆర్. విజయవాడ

నేను యిద్దరు స్త్రీలని ప్రేమించాను.

ఇద్దర్నేనా? కింగ్ సాల్మన్‌కి ఐదొందలమంది ర్యలు, ఏడు వందలమంది ఉంపుడుకత్తెలు ఉండేవారట మీరు ఇద్దర్ని ప్రేమించడానికి సంకోచిస్తున్నారా. . ఉఫ్— ఉఫ్ రాజు ర్ని చూసి ఉత్సాహం తెచ్చుకోండి!

వివాహిత అయిన స్త్రీతో ప్రేమకలాపం గించాను. ఇప్పుడామె భర్తకి తెలిసిపోయింది. లా?

సెండ్ ఫ్లవర్స్ టు యువర్ ఫ్యూనరల్!

కె ఎమ్. పర్లాకిమిడి

మిమ్మల్ని ఏదైనా సభకు ఆహ్వానిస్తే సభ సికులను గొప్పగా బోరెత్తించేస్తారుకదూ?

నేనేం రాజకీయవేత్తనా? సంఘ సంస్కర్తనా? ప్రేక్షక శ్రోతల నాడి తెలియకుండా గుడ్డిగా గడానికి!

ఎస్. ఆర్ కె. ఆర్. వెదుళ్లపల్లి.

మీరు చెప్పేవి శ్రీరంగ నీతులట చేసేవన్ని అంటున్నారు

శ్రీరంగ నీతులు బోధిస్తే వో వారంలో నా రచనా వ్యాసంగం ముగిసిపోయేది! ఇక ఉన్నవి రెండు చేతులు— ఎందరి నోళ్లు మూయను? అందుకే నేనే చెవులు మూసుకుంటున్నాను. చేత నైనంత మంచి చేయడమే నా డ్యూటీ దాన్ని మెచ్చుకుందుకు ఎవరో ఒకరు ఉండకపోరు

ఎమ్ వి. డి. గోపాలపురం

మీ జవాబులు చదువుతూంటే— చాలా హాట్‌గా ఉంటుంది కొంచెం స్వీటు కూడా చేర్చండి

నా కస్టలు స్వీటు సహించదు విమలా ఏం చెయ్యను? స్వీటు తెప్పించుకుని కొసరుకి (వోపిగ్గా) కొంచెం హాటు తెప్పించుకొంటూండే వారు రజని లాంటి వాళ్ళు ఇక్కడ అప్పుడే నేను ఆ కొసరే మేసి వూరుకొనేదాన్ని!

జి ఎన్ ఆర్. సిద్దిపేట

ప్రభుత్వం జనాభా పుట్టకుండా కుటుంబనియం త్రణను ప్రవేశపెట్టింది మరి జనాభా గిట్ట డానికి?

అయ్యో పిచ్చి తండ్రీ! తిండికి గింజల్లేకుండా — వాడుస్తోంది కదా!

జి. ఎస్ ఆర్ కాకినాడ.

మగవారి మాటలు నీటిమీది వ్రాతలు అంటారు గదా ఎంతవరకు నిజం?

అక్షరాలా నిజం సోదరీ (అసలక్షరాలే ఉండవుకదా!)

ఆమె ఆలోచనా స్రవంతికి గండి పడింది. ర్తి అయ్యేసరికి పదకొండు గంటలు టాయి. వస్తూనే నిదుర వస్తుందని, ధుకున్నాడు శ్రీనివాస్.

"హమ్‌కు డర్ లగతా మేమ్ సాబ్. ముహీం సోజావూ!" పని పిల్ల చున్ని అడిగింది.

"అచ్చా." ఓ దుప్పటి తెచ్చి ఇచ్చింది. ఆమె మనసును ముసిరిన ఆలోచనలు యెంతకూ తెగటంలేదు

"క్రాంతీ!. .లే." ఉలిక్కిపడి లేచింది. టీపాయ్‌మీద టీ పాట్ పెట్టిఉంది, ప్రక్క నున్న కుర్చీలో కూర్చుని పేపర్ చేతిలోకి తీసుకున్నాడు అతను.

'చున్నీ వెళ్ళిపోయిందా?"

"ఆ జేబికి పాలు త్రాగించిందిలే"

'టీ యెవరు చేశారు?"

"నేనే త్వరగా బ్రష్ చేసుకురా"

ఉదయమే ఒక గంట సమయము వారికి మాట్లాడుకోవటానికి దొరుకుతుంది టీ త్రాగుతూ, పేపర్ చూస్తూ పాప అల్లరి ముచ్చటగా చూస్తూ కాలం గడుపుతారు

క్రాంతి తువాలుతో ముఖం అద్దుకుంటూ వచ్చింది అతను టీ ముట్టుకోలేదు

'మళ్లీ ఇదో ఫోజు" అనుకుని టీ కలిప ఇచ్చింది అతనికి

'ఏమిటి అంత గంభీరంగా ఉన్నావ్?"

"ఏంలేదు"

'లేదంటే నాకు తెలియదేమిటి? మీ శాఖ విషాపానికి వెళ్లాలనే కదా"

"ఆలోచన ఉండగానే సరా? ఆచరించే స్వాతంత్రము లేదుకదా"

"జాణతనము దీన్నే అంటారు కాబోలు. వెళ్ళ క్రాంతీ, మీ అమ్మగార్ని చూచినట్టు ఉంటుంది."

"మీరు హృదయపూర్వకంగా చెప్పటం లేదు."

"నా మనసులో ఉన్న మాట చెబితే మళ్లీ కోపం వస్తుంది యెందుకులే"

"ఇదే కాబోలు పెద్దరికమంటే."

"నా సలహా ఏమిటంటే, హాయిగా ఓ చక్కని బహుమతి, గ్రీటింగ్స్ పంపు..."

"ఛార్లెండి దానికి అమెరికాలో మన మిచ్చే వస్తువులే తక్కువయ్యాయి మీరు మనుష్యుల్ని చులకనగా చూడటం మాని వెయ్యాలి మీ కట్నం కానుకల కోపం కార్డ్ పంపలేదు"

"బహుమతి కోసం బీదలు కూడా పంపరు ఆ సంగతి తెలుసుకో స్నేహాలు విలువలు మారుతుంటాయి' అని లేచి వెళ్లాడు

'ఛీ బి యస్సీ పాసయి వంటింట్లో పడి ఉండటంవల్లే కదా అతనికి చులకన!' క్రింది పెదవు కొరుకొంతూ అతనిపై పళ్ళు నూరింది

సాయంత్రము వచ్చి అయిదు వందల రూపాయలు ఆమె చేతికిచ్చాడు

'యెందుకు?"

"యెందుకేమిటి! పెళ్ళికి వెడతా

కానుక

నన్నావుగా. చార్జీలకు, బహుమతికి, ... అన్నింటికి..."

"నాకేం' వద్దు."

"అలక చాల్లేవోయ్. రిజర్వేషన్ చేయించనా!"

"ఊఁ. ." అన్నది ఏం కొనాలా అని ఆలోచిస్తూ. అతను వెళ్లిపోగానే, ప్రక్కింటి పంజాబి అమ్మాయితో బజారుకు వెళ్లింది. ఓ రెండు గంటలు గాలించి, అందమైన 'తాజ్ మహల్' బొమ్మ కొన్నది. వంద రూపాయలు చెల్లించింది, పాప కో గౌను కొని ఇంటికి వచ్చింది

'యెలాగు వంద పెట్టావు మరో యాభై పెట్టి ఉంగరమో, వెండి గ్లాసులో కొనవద్దా!'

"మీ వన్నీ పాత చింతకాయ భావాలు విదేశాలలో ఉండేవారికి అలంకార వస్తువు లంటే చాలా ప్రీతి'

'మనము రెంటికి చెడ్డ వారము అవుతున్నాము విదేశీయుల ఆచారాలను పాటించలేము' అన్నాడు. ఆ తరువాత తాజ్‌మహల్ బొమ్మ ముట్టుకొని పదిలంగా పెట్టి పగిలి పోకుండా ప్యాక్ చేశాడు.

నాల్గు రోజుల తరువాత భార్యా బిడ్డల్ని బండి యెక్కించాడు శ్రీనివాస్

"త్వరగా వచ్చేస్తావుకదూ . ." అన్నాడు. అతనికి ఒంటరిగా ఉండాలంటే దిగులుగా వుంది. క్రాంతి హృదయములో దిగులుగా ఉన్న

పి. పి. షాద్‌నగరు

మీనుండి సౌమ్యంగా జవాబు రాబట్టాలంటే ఎలాంటి ప్రశ్నలు రాయాలి?

నన్ను పొగుడుతూ రాయండి సార్. చాలు! ఎందుకు పొగడాలని మటుకు అడక్కండి.

ఎమ్. వి. ఆర్. టాటానగర్.

ఏమండీ మీకు ప్లస్‌లు ఎన్ని? మైనస్‌లు ఎన్ని?

లక్షసార్లు చెప్పాను సార్— ఏ తల్లికీ ఏ బిడ్డా మైనస్ కాదని?! ఇంకా ఎందుకీ పిచ్చి రాతలు? కొడుకుల్ని కష్టపడకుండా కనడు. కూతుళ్ళనీ అంతే. ఇంక మీ కెందుకీ తేడాలు?

ఎస్. పి. బి. కాకినాడ.

మీ ప్రశ్నావళి శీర్షిక ప్రజలకు ఏ విధముగానూ ఉపయోగపడని కబుర్ల శీర్షిక

కరెక్ట్! గాసిప్ ఒకోప్పుడు టానిక్‌లా పనిచేస్తుంది— వాడి చూడండి.

వి. ఎల్. ఆర్. హైదరాబాదు

నేను గురువారము రాత్రి నిద్రలో వార పత్రిక వారపత్రిక అని కలవరిస్తానట. ఎందుకో తెలుసా?

మీ అభిమాన, సుందరతమ సుకుమార నటుని ముఖచిత్రం ఉంటుందేమోనని! అంతకంటే ఆంధ్ర యువత దేనికి ఆత్రపడుతుంది రోజా!

బి. ఎస్. బి శ్రీకాకుళం.

మీ నోటి దురుసుతనము పారము మీ వద్ద నేర్చుకోవాలని ఉంది.

అయ్యో రామా! శ్రీకాకుళంలో ఉంటూ యీ మాత్రం విద్యకి నా దాకా రావాలా తమ్ముడూ,! అక్కడే దొరుకుతారు— బోలెడు మంది గురువులు.

వై. డి. ఆర్— బాదంపూడి.

పవిత్రమైనది పతివ్రత అనే పదాలు ఈనాడు? పడివుండేది పవిత్రత అనే నిర్వచిస్తున్నారీనాడు!

ఎ. హెచ్. సి హెచ్. రేపల్లె.

రచయిత అనిపించుకొనుటకు ఏమి చేయాలి?

ఒకటి రెండు రచనలు ప్రచురించాలి. నీవే రాయ నక్కరలేదు. నీ పేరుంటే చాలు!

జె. జి. కె. కందుకూరు,

తడి చీరతో మంచినీళ్ల బిందె తెస్తే తప్పు లేదు. స్లీవ్‌లెస్ జాకెట్టు సరదాకి వేసుకుంటే తప్పు పడతా రెందుకీ పెద్దలు?

మొదటిది సహజం అనీ, రెండోది ఫ్యాషననీ వాళ్ల బాధ!

సి. ఎస్. ఎమ్— కందుకూరు.

భిక్షాటనం చేసే వాళ్ళంతా భగవంతుని పేరు చెప్తారెందుకు?

ఇంకెవరి పేరు చెప్తే ఎవరు పూరు కుంటారు? ఇంకా వీళ్ళు నయం కదా, దేవుం పేరు చెప్పి దోచుకునే వాళ్ళకంటే.

స్నేహితురాలిని, తల్లిని చూస్తానన్న సంతో షంతో దిగులు వ్యక్తం చేయలేకపోయింది.

* * *

రాధను చూచిన క్రాంతి మనస్సు ఉప్పొంగి పోయింది. 'రాధీ' అంటూ కౌగలించుకుంది. అసలే పచ్చని రాధీ మరీ రంగుతేరి గులాబి పువ్వులా కనిపించింది.

"నువ్వేం మారలేదే క్రాంతి!" అన్నది నవ్వుతూ. ఇద్దరు కాసేపు మాటలు రానట్టు కూర్చున్నారు

"అమ్మా...ఇది..." బేబి వెళ్లి బల్ల మీది యాష్‌ట్రే తెచ్చింది.

"ఇది మీ ఫస్ట్ ఇష్యూనా?"

"అవునే. బేబీ ఆంటికి హల్లో చెప్పు."

బేబి ముద్దుగా 'హల్లో' అంటూ చేయి చాపింది. ఆ చెయ్యి అందుకుని నొక్కి వది లింది రాధ.

"అమెరికాలో అయితే కనీసము అయిదా రేళ్లు లైఫ్ ఎంజాయ్ చేస్తారే. ఫ్యామిలీ ప్లానింగ్ ప్రతి ఒక్కరు పాటిస్తారు."

"అలాగా!!" కాస్త చిన్నబుచ్చుకుంది క్రాంతి. మళ్లీ జవాబు చెప్పింది.

"వారికి మనకున్నంత బాధ్యత ఉండదు కదే. పెళ్లి చదువులు అంటూ హైరానా పడరు. నాకు పాతిక, ఆయనకు ముప్పై— ఇంకా ఆలస్యంగా పుట్టే పిల్లలు సమస్యగా తయారవుతారుకదా."

"అఫ్‌కోర్స్!...ఇదుగో ప్రసాద్ వస్తు న్నాడు. లేచింది.

"మీట్ మై క్లోజ్ ఫ్రెండ్ క్రాంతి ... మై ఉడ్ బి." పరిచయము చేసింది. ఇద్దరు నమస్కరించుకున్నారు.

"ఏడిదేమిటి డియర్ బోరు కొడుతుంది" అతను కూర్చుని సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"పేకాడుదామా?" రాధ అడిగింది.

"ఓ,యస్" రాధ పేకతెచ్చికలుపసాగింది.

"రాధీ, నేను వెళ్లి అమ్మను చూసి వస్తానే" అన్నది కూతుర్ని యెత్తుకుని.

"ఓబ్బాయ్! సరాసరి వచ్చేసావా? వెళ్లు ముహూర్తం వేళకు వచ్చెయి."

"ముందే వచ్చేస్తాను." క్రాంతి ఇంటికి వచ్చింది. తల్లితో మాట్లాడుతున్నా మన సంతా రాధ దగ్గరే ఉన్నది.

కూతుర్ని తల్లి దగ్గరే వదిలి పెళ్లి వారింటికి వెళ్లింది. నల్గురు ముత్తయిదు వులు పూలజడ, పాదాలకు పారాణి పెడు తున్నారు ఒంటినిండా నగలతో మెరిసి పోతుంది రాధ.

"అత్తయ్యా! పనో అని పరుగులు పెడుతున్నావు నువ్వు వెళ్ళి. క్రాంతి వచ్చింది" అన్నది బుగ్గన చుక్క పెట్టించు కుని, పాపిట సేరు తగిలించుకుంది. క్రాంతికి నవ్వు వచ్చింది.

పెళ్లి అవగానే పిల్లలు పుట్టకూడదన్న అమెరికా వాళ్ల ఏవయసుకా ముచ్చట! అని చెప్పలేదేమో అనుకుంది.

ఆ తరువాత రాధ బంధువులు రావడంతో క్రాంతి ఉనికే మరిచిపోయింది. క్రాంతి బాధ పడింది. కాని వెంటనే ఛీ నాకు ప్రాముఖ్యత ఇస్తుంది కాబట్టే నిర్లక్ష్యం చెయ్యగల్గింది. వారితో మర్యాదకోసం మాట్లాడుతుంది' అనుకుని నవ్వుకుంది.

వివాహము ముగిసింది. అందరితోటు తను తెచ్చిన కానుక అందజేసింది స్నేహితు రాలికి. ఫోటోలు, అల్లరి, గోలగా ఉంది పెళ్లిపందిరి. మరురోజు మళ్లీ రావచ్చని, తన ఇంటికి బయలుదేరింది.

"ఈ రాధకేం తెలియదు. కనిపించిన వారికల్లా కార్డ్సు ఇప్పించింది. అడ్డమైన మూక వచ్చి చేరారు." విసుక్కుంటుంది రాధ అత్త.

అక్కడే ఒక బీద కుటుంబము కూర్చుని ఉంది. వాళ్లబ్బాయి అమెరికాలో ఉన్నాడట. రాధకు చాలా సహాయము చేశాడట. రాధ ఆ కృతజ్ఞతతో పిలిచింది. వారి బీదరికం ఇంట్లోవారికి గిట్టలేదు.

"ఈ భావం ఉన్నవారు ఆహ్వానాలు పంప కూడదు అనుకుంది."ఇంటికి తిరిగి వచ్చింది.

రెండవరోజు ఒకసారి స్నేహితురాలికి కని పించాలని వెళ్లింది క్రాంతి.

"రావే క్రాంతీ! ఆయనగారేమో స్నేహి తులతో వెళ్లారు. భోజనానికే వస్తానన్నారు. బోర్ కొడుతుంది." అన్నది రాధ. బంధువు లెవరు లేనట్టున్నారు. ఇల్లు నిశబ్దంగా ఉంది.

"పేకాడదామా?"

"నీకు వచ్చా?"

"ఏదోకొద్దిగా..." ఇద్దరు పేక కలిపారు. అరగంట గడిచేసరికి, పేక విసిరికొట్టి, లేచింది రాధ

"ఏయ్ ఫూల్! కొద్దిగా అంటూ చాంపి యన్‌లా ఆడుతున్నావే."

వారు వద్దనకన్నా లోపలి నుండి రాధ,

తల్లి, అత్త మాటలు వినిపిస్తున్నాయి. వచ్చిన బహుమతుల మీద రన్నింగ్ కామెంటరీ జరుగుతుంది. క్రాంతికి అక్కడ ఉండాలని లేదు.

"వస్తానే." లేచింది.

"రాధా! ఓ పది నిముషాలు ఇలా రావే. ఇంగ్లీషులో ఉన్నాయి కొన్ని పేర్లు. ఈ బహుమతుల లిస్ట్ రాసుకోవద్దు..." మేనత్త పిలిచింది.

"రావే క్రాంతి, ఈ పద్దులంటే బోర్. నువ్వు చెప్పు." చేయి పట్టి స్నేహితురాలిని లాక్కుపోయింది.

రాధ ఇచ్చినవారి పేరు ధర ఉజ్జాయింపుగా చెబుతుంటే క్రాంతి పట్టిక తయారుచేస్తుంది.

"ఆ తోలు ముఖం సన్యాసి, రావుగాడిచ్చాడా ఈ టీ సెట్టు! వాడి కూతురికి వెండి గ్లాసు ఇచ్చాము" మేనత్త మూతి తిప్పింది.

"ఈ టీ సెట్టు ఖరీదు యెంత ఉంటుందే క్రాంతీ!" రాధ అడిగింది.

"పాతిక రూపాయలన్నా ఉంటుంది..."

"ఇదిగో నమ్మాయ్ ఢిల్లీలో అంత ధర ఉంటుందేమో! ఇక్కడ రోడ్డు ప్రక్కన బోలెడున్నాయి. పదరూపాయలు రాయవే."

"ప్రక్కింటి లలితమ్మ మిల్క్ బాయిలర్ ఇచ్చిందే. ముక్కున వేలుంచుకుందామే. ముగ్గురి కూతుళ్లకు మూడు వెండి కుంకుమ భరిణలిచ్చాము."

"అసలు నువ్వు మాట్లాడకు వదినా, నాకు మండిపోతుంది. వెండి, బంగారం పెడితే మనది మనకు వస్తుందే అని నువ్వు కాదు కానుకలు ఇప్పించింది." రాధ తల్లి అన్నది. తల్లిని, అత్తను మందలిస్తుందేమోనని స్నేహితురాలివంక చూచింది. రాధకవేం వినిపించనట్టు, తను వెంట తీసుకువెళ్లే వస్తువులు ఏరి ప్రక్కన పెట్టుకుంటుంది.

క్రాంతికి గాభరాగా ఉంది. తన పెళ్లిలో చిన్న దిద్దుల జత కానుకగా ఇచ్చింది రాధ. ఇప్పుడెలా?

"ఈ తాజ్‌మహల్ బొమ్మ ఎవరిదో..."

'క్రాంతి శ్రీనివాస్' రాధ చటుక్కున చెప్పింది.

"ఊం..." దాన్ని దూరంగా పెట్టింది ఆమె. మా అంతస్తుకు సరితూగవని నెట్టినట్టు అనుభూతి చెందింది క్రాంతి.

"మీరు...అమెరికాలో డెకొరేషన్‌కు చాలా ప్రాముఖ్యత ఇస్తారట. అందుకే ఈ బొమ్మ తెచ్చాను రాధా!" అన్నది బిడియంగా.

"ఇప్పుడేమయిందే...అమ్మా! ఆ బొమ్మ నేను తీసుకువెళ్లే సామానులో పెట్టు."

"దాని కాలు విరిగిపోయిందే రాధా." తల్లి అన్నది.

"విరిగింది ఇవ్వకూడదని తెలియదా క్రాంతి!" మేనత్త అడిగింది.

"లేదండీ...నేను స్వయంగా కొన్నాను."

మరి యెట్లా విరిగింది? విరిగే వస్తువులు విరుగుతూనే ఉంటాయి. తీసుకువెళ్లి 'అమ్మాయి ఆడుకుంటుంది." ఆవిడ దాన్ని, విరిగిన కాలును చూపింది. క్రాంతి రాధవంక



చూచింది. ఆమె ఏం మాట్లాడలేదు.

క్రాంతికి భూమి కదిలినట్టు అనిపించింది. విరిగింది తాజ్‌మహల్ బొమ్మకాదు; ఆమె హృదయంలో స్నేహానికి కట్టుకున్న పవిత్రమైన గోపురం! రాధ అత్త తిరిగి ఇచ్చింది తాజ్‌మహల్ బొమ్మకాదు. ధనవంతుల తత్వానికి నిర్వచనము! ఆమె కళ్ళముందు యెంతో శ్రద్ధగా కూర్చుని ప్యాక్ చేసే భర్త కనిపించాడు. కానుక అంటే, కలకాలం తమను గుర్తుకు తెచ్చేవి, అభిమానానికి చిహ్నాలు! కాని అవి వ్యాపార సరళిలోకి దిగాయి. సగటు గంటకు ఒకరు అమెరికా వెడుతున్నారు. వేష, భాషలు మారినా, మారనిది ఇరుకయిన హృదయమేనేమో! సంస్కారము, సహృదయత లేని చదువులు యెందుకో? కానుకకు విలువ కట్టారు. కాని తను అంత దూరం నుండి వచ్చిన, ప్రేమాను రాగాలకు విలువ కట్టగలరా!

భర్త అపురూపంగా పేక్‌చేసిన బొమ్మను అపా, విసుగ్గా పట్టుకుంది.

"ఉండనీయవే... నీకున్నది తెచ్చావ్!"

మొక్కపోయిన వస్తువులు కానుకలుగా తగవు." చటుక్కున తన చేతికి ఉన్న నీలం పొడి ఉంగరం తీసి రాధ చేతికి పెట్టింది.

"ఇప్పుడు ఇది యెందుకే?"

"నాగుర్తు ఏదయినా నీదగ్గరుండాలి" బలవంతంగా కన్నీరు అదిమి పట్టింది.

"అమ్మా చూడే" అత్త, తల్లి ముఖాలు వికసించాయి, వారి శ్రమకుఫలితం దక్కిందన్న ఉత్సాహము ముఖంలో కనిపించింది.

వస్తానే. బేబి లేచి ఉంటుంది."

"ఉండమ్మా వెళ్దువుగాని. ప్రసాద్ రాగానే వడ్డించేస్తాను. నీ కూతురు అరిగిపోదులే" ఆ ఆప్యాయత వెగటుగా కనిపించింది.

"అమ్మ దగ్గర చేరిక లేదు దానికి వస్తాను." గబగబ బయటికి వచ్చింది. కళ్ళు ఒత్తుకుని రిక్షా మాట్లాడుకుంది.

తల్లి బేబిని యెత్తుకుని తిరుగుతుంది వరండాలో.

"వచ్చావా క్రాంతి! నీ కూతురు నన్ను ఏడుచెరువుల నీళ్ళు త్రాగిస్తుందే అమ్మా... తీసుకువెళ్ళిన కానుక మళ్ళీ తెచ్చావేమే!" అన్నది బేబినిచ్చి, కానుక అందుకుంటూ.

"అమ్మా! పేకేజ్ అదే. అది తాజ్‌మహల్ బొమ్మ. విరిగిందట. బేబికిచ్చేసింది రాధ."

"యెంత గొప్పవాళ్ళయినా ఇంత అందమయిన బొమ్మనిలా ఇచ్చుకుంటారే! ఉండు అతికించి బల్లమీద పెడతాను. పద భోజనం చేద్దువు.

"కడుపు నిండుగా ఉందమ్మా..."అన్నది. తల్లి రేడియో పెట్టింది. ఆర్. బాలసరస్వతి కంఠము తీయగా మధురంగా వినిపిస్తుంది. "సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!" చటుక్కున రేడియో ఆపింది.

"నీకా పాటంటే యెంతో ఇష్టం కదే!"

"పాటకు అర్థం మారిపోయిందమ్మా. "సృష్టిలో తీయనిది డబ్బు ఒక్కటే ...!" అన్నది, వేదాంతిలా. ఆమె కళ్ళముందు తొక్కుడు బిళ్ళలు, బొమ్మలాటలు, కోలాటాలు, ... యెన్నో గిర గిర తిరగాయి. ఒక్క సత్యం కళ్ళముందు నిల్చుంది. ప్రొద్దుపొడిచే దగ్గర తనుంటే, ప్రొద్దుగ్రుంకే దగ్గర రాధ ఉంది. మార్పు సహజమేనని సంతృప్తి పడింది.

"ఏమిటో, దీని వాలకం ఇది" తల్లి విసుక్కుంటూ వెళ్ళిపోయింది.

సరసజ్ఞుల రసానుభూతికి అంకితం

వసంతంలో మీ తియ్యని
కోర్కెలను చిగిర్చి
గ్రీష్మంలో మీ తీరని తృష్ణను తీర్చి
వర్షంలో హర్షాన్ని చిలికించి
హేమంతంలో వసంతాన్ని చిందించి
అన్ని ఋతువులను అతిక్రమించి
ఆనందాన్ని, ఆహ్లాదాన్ని
మీకు అన్నివేళలా అందించేవి



అరంజి స్క్వాష్
అనాస స్క్వాష్
మామిడి స్క్వాష్
అరంజి-అనాస స్క్వాష్
(మిశ్రమం)
మిశ్రమ ఫలముల జామ్
మామిడి పండ్లముక్కలు
ప్రకృతి సహజములు
ప్రశస్తములు అయిన
పండ్లనుండి తయారయినవి.

APSA RASA

పండ్లు. పండ్ల రసాలు. పానీయాలు. జామ్‌లు

దివ్యమైన రసానుభూతికి, మధుర స్మృతులకు - అప్సరస

తయారు చేయువారు:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్

హైదరాబాద్-500 004

ఫ్యాక్టరీ: ఫ్రూట్ ప్రిజర్వేషన్ ఫ్యాక్టరీ అనంతరాజుపేట, కోడూరు (R. S.) కడప జిల్లా

ASP/APSA/751